క్లుప్తంగా

ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రోత్సాహకాలు

మాకవరపాలెం: గిడుతూరు ఉన్నత పాఠశాలలో పదో తరగతిలో అధిక మార్కులు సాధించిన విద్యార్థులు సింగంపల్లి తనూజ, రెడ్డి లలితారమణి, పోలిరెడ్డి వైష్ణవిలకు ప్రోత్సాహకాలు అందజేశారు. స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా గ్రామానికి చెందిన చిటికెల స్వామినాయుడు జ్ఞాపకార్థంగా మొదటి బహుమతిగా రూ.10 వేలు, ద్వితీయ రూ.7,500, తృతీయ రూ.5 వేలు చొప్పున అందజేశారు. వైఎస్సార్‌సీపీ నేత మూకల బాలకృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎం. కోడూరులో అంబేడ్కర్ విగ్రహావిష్కరణ



అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న సర్పంచ్ గొల్లవిల్లి సంజీవిరావు

మాడుగుల రూరల్: ఎం. కోడూరు జెడ్పీ హైస్కూలు ఆవరణలో డాక్టరు బీఆర్ అంబేడ్కర్ విగ్రహాన్ని సర్పంచ్ గొల్లవిల్లి సంజీవిరావు మంగళవారం ఆవిష్కరించారు. స్థానిక పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి గొల్లవిల్లి రాజేష్, వరలక్ష్మి దంపతులు దాతృత్వంతో ఈ విగ్రహం ఏర్పాటు చేశారు. దాతలతోపాటు ఎంపీటీసీ ముమ్మిన రమణబాబు, స్కూలు కమిటీ చైర్‌పర్సన్ కోన అన్నపూర్ణ, గ్రామ శాఖ అధ్యక్షుడు పడాల అప్పలనాయుడు, చింతల వెంకటరమణమూర్తి, వార్డు సభ్యులు పోతిన జగదీశ్, హెచ్‌ఎం కనకారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

త్వరితగతిన ఓటరు సర్వే పూర్తి చేయండి



బీఎల్వోల సమావేశంలో త్రిమూర్తులు, శ్రీరామచంద్రమూర్తి

కె.కోటపాడు: ఈ నెల 21వ తేదీలోగా ఇంటింటి ఓటరు సర్వేను బీఎల్వోలు పూర్తి చేయాలని తహసీల్దార్ కార్యాలయ ఎన్నికల సీనియర్ అసిస్టెంట్ జె.త్రిమూర్తులు తెలిపారు. చౌడువాడ, గుల్లేపల్లి, పైడంపేట గ్రామాల్లో మంగళవారం ఇంటింటా ఓటరు సర్వేను ఆయన పరిశీలించారు. చౌడువాడలో బీఎల్వోలతో సమావేశమై పలు సూచనలు చేశారు. ఇతర గ్రామాలకు శాశ్వతంగా వలస వెళ్లినవారు, డబుల్ ఎంట్రీ, మరణించిన వారి ఓట్లు వారి కుటుంబ సభ్యులకు నోటీసులందించి పారదర్శకంగా తొలగించాలన్నారు. ఓటరు సర్వే సూపర్‌వైజర్ రామచంద్రమూర్తి పాల్గొన్నారు.

పీహెచ్‌సీ భవన నిర్మాణం పరిశీలన



ఆస్పత్రి భవన నిర్మాణాన్ని పరిశీలిస్తున్న ఎంపీపీ జగన్‌మోహన్

కె.కోటపాడు: లంకవానిపాలెం పీహెచ్‌సీ నూతన భవన నిర్మాణాన్ని యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని ఎంపీపీ రెడ్డి జగన్‌మోహన్ తెలిపారు. రూ.1.60 కోట్లతో నిర్మిస్తున్న భవన నిర్మాణాన్ని మంగళవారం ఆయన పరిశీలించారు. నాణ్యతా ప్రమాణాలతో పనులు చేపట్టాలని నిర్మాణదారులకు సూచించారు. అనంతరం ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో పాల్గొన్నారు. వైద్యాధికారి శైలజ, సర్పంచ్ వేచలపు దొరబాబు, ఎంపీటీసీ చీపురపల్లి అచ్చిబాబు, రొంగలి వెంకటరమణ, బండారు ముత్యాలనాయుడు, ఆదిరెడ్డి రామునాయుడు, హెల్త్ సూపర్‌వైజర్ జె.సన్యాసిరావు పాల్గొన్నారు.

ఓటర్ల నమోదుపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

బుచ్చెయ్యపేట: ఓటరు నమోదులో నిర్లక్ష్యం వహించే పోలింగ్ సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని చోడవరం ఎన్నికల రిటర్నింగ్ అధికారి ప్రమీలాగాంధీ హెచ్చరించారు. మంగళవారం బుచ్చెయ్యపేటలో అన్ని గ్రామాల బీఎల్వోలతో సమీక్షించారు. కుటుంబంలోని ఓటర్లంతా ఒకే బూత్‌లో ఉండేలా చూడాలన్నారు. ప్రతి ఓటరు కార్డుకు ఆధార్, ఫోన్ నంబర్ అనుసంధానం చేయాలన్నారు. అన్ని గ్రామాల్లో ఓటర్ల సర్వేను వేగవంతంగా పూర్తి చేయించాలని తహసీల్దార్ వెంకటేశ్వరరావుకు సూచించారు.

ఆనాటి త్యాగఫలమే నేటి స్వాతంత్య్రం

- చోడవరంలో జాతీయ జెండా ఆవిష్కరించిన విప్ కరణం ధర్మశ్రీ
- వాడవాడలో ఘనంగా పంద్రాగస్టు వేడుకలు



చోడవరం బాలికల హైస్కూల్‌లో విన్యాసాలు చేస్తున్న విద్యార్థినులు



నర్సీపట్నం: జాతీయ జెండాను ఎగురవేస్తున్న ఎంపీపీ రాజేశ్వరి



నర్సీపట్నం: జాతీయ జెండాను ఎగురవేస్తున్న డీఎఫ్‌వో రాజారావు



బీసీ గురుకుల పాఠశాలలో జాతీయ జెండాకు వందనం చేస్తున్న ప్రిన్సిపాల్ వెంకటరెడ్డి



నర్సీపట్నం: జాతీయ జెండాకు వందనం చేస్తున్న సీనియర్ సివిల్ జడ్జి సాయికుమారి



బుచ్చెయ్యపేట: వడ్డాది కాలేజీలో జెండా ఎగురవేస్తున్న ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ

చోడవరం: ఎందరో త్యాగమూర్తుల ఫలమే స్వాతంత్య్రమని ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ అన్నారు. 77వ స్వాతంత్య్ర దిన వేడుకలు మంగళవారం వాడవాడలా ఘనంగా జరిగాయి. చోడవరంతోపాటు బుచ్చెయ్యపేటలో ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ జాతీయ జెండా ఎగురవేశారు. మహాత్మా గాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. స్వాతంత్య్ర సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని ఆయన అన్నారు. మహాత్ముడు కలలు గన్న గ్రామ స్వరాజ్యాన్ని స్థాపించే దిశగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పని చేస్తున్నారని, అందుకే పల్లెల వద్దకే పరిపాలన అందించే దిశగా గ్రామ సచివాలయ, వలంటీర్ల వ్యవస్థను అమలులోకి తెచ్చారన్నారు. ఎంపీడీవో కార్యాలయం వద్ద అంతర్జాతీయ వెటరన్ క్రీడాకారిణి ముత్యం లక్ష్మి(80)ని ధర్మశ్రీ సత్కరించారు. డీసీఎంఎస్ చైర్మన్ పల్లా నర్సింగరావు, ఏఎంసీ చైర్మన్ ఏడువాక సత్యారావు, ఎంపీపీ గాడి కాసు అప్పారావు పాల్గొన్నారు.

చోడవరం కోర్టుల సముదాయంలో..

చోడవరం కోర్టుల సముదాయంలో సీనియర్ సివిల్ జడ్జి అరుణశ్రీ జెండా ఎగురవేయగా, బార్ అసోషియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు. చోడవరం పోలీసు స్టేషన్‌లో సీఐలు బి. శ్రీనివాసరావు, తాతారావు జెండా ఎగురవేయగా ఎస్‌ఐలు అప్పలనాయుడు, సూర్యనారాయణ పాల్గొన్నారు. గోవాడ సుగర్ ఫ్యాక్టరీలో సెక్యూరిటీ సిబ్బంది మార్చ్‌ఫాస్ట్ మధ్య జాతీయ జెండాను ఫ్యాక్టరీ ఎండీ సన్యాసినాయుడు ఎగురవేశారు.

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

నర్సీపట్నం: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. స్వాతంత్య్రం కోసం పోరాడిన నాయకుల త్యాగాలు వృథా కానివ్వబోమన్నారు.



నర్సీపట్నం తహసీల్దార్ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న ఎమ్మెల్యే గణేష్

నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం పాటు పడతానన్నారు. మున్సిపల్ వైస్‌చైర్మన్లు కోనేటి రామకృష్ణ, తమరాన అప్పలనాయుడు, టౌన్ పార్టీ అధ్యక్షులు ఏకా శివ, తహసీల్దార్ అన్నాజీరావు పాల్గొన్నారు. ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో హెచ్.వి.జయరాం జాతీయ జెండాను ఎగురవేశారు. ఉత్తమ సేవలు అందించిన సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందజేసారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ ఏవో సూర్యనారాయణ, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు. మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ కనకారావు, కౌన్సిలర్లు, సిబ్బంది పాల్గొన్నారు. డివిజనల్ అటవీశాఖ కార్యాలయంలో డీఎఫ్‌వో రాజారావు జెండాను ఎగురవేసారు. ఉత్తమ సిబ్బందికి ప్రశంసాపత్రాలను అందజేసారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ సుర్ల రాజేశ్వరి జాతీయ జెండాను ఎగురవేసారు. ఈ కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ తాతబాబు, ఇన్నరత్నం ఎంపీడీవో జయమాధవి, ఎంఈవో తలుపులు పాల్గొన్నారు. కోర్టు సముదాయంలో సీనియర్ సివిల్ జడ్జి సాయికుమారి జాతీయ జెండాకు వందనం చేశారు. సిటీక్లబ్ జరిగిన స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు చింతకాయల సన్యాసిపాత్రుడు జెండాను ఎగురవేసారు. బీసీ బాలుర గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ ఎస్.వెంకటరెడ్డి జాతీయ జెండాను ఎగురవేసారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన పలు విన్యాసాలు విశేషంగా ఆకట్టుకున్నాయి.చైర్మన్ బాబ్జి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. వ్యవసాయ మార్కెట్ యార్డులో చైర్మన్ చిటికెల భాస్కర్‌నాయుడు జాతీయ జెండాను ఎగురవేసారు. ఎన్టీఆర్ వాకర్స్‌క్లబ్ ఆధ్వర్యంలో స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

చిన్నారులకు ప్రోత్సాహకాలు

మాడుగుల రూరల్: కె.జె.పురం జెడ్పీ హైస్కూలులో ప్రాథమిక పాఠశాలకు చెందిన మూడో తరగతి విద్యార్థిని కర్రి రష్మిత ఆంగ్లంలో అనర్గళంగా మాట్లాడి సభికులను ఆశ్చర్యపరిచింది. చిన్నారికి స్థానిక సంతోషి మాత ఆలయ కమిటీ చైర్మన్ కాళ్ల అమ్మతల్లినాయుడు రూ.500 అందించి అభినందించారు. వరహాపురం కెనరా బ్యాంకు నుంచి ఇద్దరు ప్రాథమిక పాఠశాల విద్యార్థినులకు రూ.2,500 చొప్పున అందజేశారు.



కె.జె.పురం హైస్కూలులో జాతీయ పతాకం ఆవిష్కరిస్తున్న గ్రామపెద్దలు



రావికమతం: సంప్రదాయ వేషధారణలో హైస్కూల్ విద్యార్థులు



ఎం. కోటపాడులో జాతీయ పతాకం ఆవిష్కరిస్తున్న ఉప సర్పంచ్ శానాపతి గంగాధర్



రావికమతం : ఎంపీడీవో కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ పైల రాజు, తహసీల్దార్



రావికమతం: కొత్తకోటలో జెండా ఎగురవేస్తున్న డీసీఎంఎస్ డైరెక్టర్, సొసైటీ చైర్మన్ సత్యదేవ



మాకవరపాలెం: మండల పరిషత్ వద్ద సెల్యూట్ చేస్తున్న ఎంపీపీ, అధికారులు



మాకవరపాలెం: జి.కోడూరు హైస్కూల్లో రోప్ పిరమిడ్ విన్యాసాలు చేస్తున్న విద్యార్థులు



ప్రశంసా పత్రాలను అందజేస్తున్న ఆర్డీవో జయరాం



దేశ నాయకుల వేషధారణలో విద్యార్థులతో ఎమ్మెల్యే గణేష్



మాడుగుల: జేడీపేటలో జెండా వందనం చేస్తున్న వైస్ ఎంపీపీ రాజారామ్, సర్పంచ్ కృష్ణమూర్తి



మాడుగుల కేజీబీవీలో జాతీయ జెండాకు వందనం చేస్తున్న ఎంఈవో దేముడమ్మ, ఎస్‌వో విజయ



మాడుగుల కింతలి వల్లాపురంలో జెండాకు వందనం చేస్తున్న సర్పంచ్ రాంబాయి



కె.కోటపాడులో జెండా వందనం చేస్తున్న ఎంపీపీ జగన్‌మోహన్, జెడ్పీటీసీ అనురాధ



కె.కోటపాడు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న సబ్ రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు



సిటీ క్లబ్‌లో జాతీయ జెండా ఎగురవేస్తున్న వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు సన్యాసిపాత్రుడు



దేవరాపల్లి: తారువలో డిప్యూటీ సీఎం సతీమణి రమణమ్మ, జెడ్పీటీసీ సత్యం



దేవరాపల్లి: జాతీయ జెండాకు వందనం సమర్పిస్తున్న ఎంపీపీ రాజేశ్వరి



గొలుగొండ: జెండాకు వందనం చేస్తున్న తహసీల్దార్ ఆనందరావు



రావికమతం : గుమ్ముడు వీధి స్కూల్‌లో జెండా వందనం స్వీకరిస్తున్న జెడ్పీటీసీ రమణమ్మ



మాకవరపాలెం: ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నగదు అందిస్తున్న వైస్ ఎంపీపీ, తదితరులు



నాతవరం: పంద్రాగస్టు వేడుకల్లో ఎంపీపీ సాగిన లక్ష్మణమూర్తి, అధికారులు



మాడుగులలో జాతీయ జెండా వందనం చేస్తున్న ఎంపీపీ రామధర్మజ తదితరులు



రావికమతం :సర్కిల్ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న సీఐ సయ్యద్ ఇలియాస్ మహమ్మద్



నాతవరం: అల్లూరి సీతారామరాజు విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ శ్రీనివాస్ నాయుడు



చీడికాడ: పార్టీ కార్యలయం వద్ద జెండా ఎగురవేస్తున్న మండలాధ్యక్షుడు రాజుబాబు



మాడుగుల రూరల్: కె.జె.పురం హైస్కూలులో ప్రసంగిస్తున్న మూడో తరగతి చిన్నారి

ఉత్తమ సేవలకు పురస్కారాలు

వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉత్తమ సేవలందిస్తున్న ఉద్యోగులకు గుర్తింపు లభించింది. నర్సీపట్నం, చోడవరం, మాడుగుల నియోజకవర్గాల్లో పని చేస్తున్న పలువురికి పంద్రాగస్టు సందర్భంగా డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర, కలెక్టర్ రవి పట్టాన్‌శెట్టి పురస్కారాలు అందించి అభినందించారు.



నర్సీపట్నం ఆస్పత్రి సూపరింటెండెంట్ నీలవేణిదేవి

బుచ్చెయ్యపేట మండలం ఎల్.శింగవరానికి చెందిన మంత్రి విడుదల రజని నుంచి అవార్డు అందుకుంటున్న కానిస్టేబుల్ హరికృష్ణ

బుచ్చెయ్యపేట హౌసింగ్ ఏఈ రామచంద్రరావు

కె.కోటపాడు ఆర్ డబ్ల్యూఎస్ డీఈ సూర్యనారాయణ

దేవరాపల్లి పీఆర్ ఏఈ ఉమామహేశ్వర రావు

మాకవరపాలెం ఎంపీడీవో అరుణశ్రీ

బుచ్చెయ్యపేట ఎంపీడీవో సువర్ణరాజు

బుచ్చెయ్యపేట ఏపీఎం బాలరాజు

మెయిన్ రోడ్డు విస్తరణ చేసి తీరుతాం

నర్సీపట్నం ఎమ్మెల్యే గణేష్



ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్

నర్సీపట్నం: ఎవరేమనుకున్నా.. నర్సీపట్నం మెయిన్ రోడ్డు విస్తరణ చేసి తీరుతామని ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రోడ్డు విస్తరణపై వస్తున్న అపోహలను నమ్మవద్దన్నారు. రోడ్డు విస్తరణపై కొంత మంది భవన యజమానులు కోర్టుకు వెళ్లారన్నారు. అయినప్పటికీ భవన యజమానులకు టీడీఆర్, బాండ్లు కానీ భూసేకరణ ద్వారా నష్టపరిహారం చెల్లించాలని మాత్రమే హైకోర్టు సూచించిందన్నారు. పట్టణ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని భవన యజమానులను తాను స్వయంగా కలిసి వివరించానన్నారు. దాంతో వంది మంది భవన యజమానులు ముందుకొచ్చి నిరభ్యంతర పత్రాలను ఇచ్చారన్నారు. వీరికి చేతులెత్తి నమస్కరిస్తున్నానన్నారు. ఈ నెల 17వ తేదీన మున్సిపల్ కార్యాలయంలో సమావేశమై వారి సందేహాలను నివృతి చేస్తామన్నారు. మార్కింగ్ ఇచ్చిన విస్తరణ మేరకు రిజిస్ట్రార్ కార్యాలయంలో గిఫ్ట్ డిడ్ చేసిన వారికి టీడీఆర్ బాండ్లు ఇస్తున్నామన్నారు. టీడీఆర్ బాండ్లకు ముందుకురాని భవన యజమానులకు సంబంధించి వందడుగులకు భూసేకరణ చేసి నగదు రూపంలో నష్టపరిహారం చెల్లించి విస్తరణ చేపడతామన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్లు కోనేటి రామకృష్ణ, తమరాన అప్పలనాయుడు, పార్టీ నాయకులు ఉన్నారు.

ఆర్మీ, నేవీ మాజీ ఉద్యోగులకు సత్కారం



మాట్లాడుతున్న నేవీ మాజీ సైనికుడు తమ్మునాయుడు

రోలుగుంట: జీవకారుణ్య సంఘ సేవా కార్యక్రమాలు ఆదర్శమని ఇండియన్ నేవీ మాజీ సైనికుడు మద్దు తమ్మునాయుడు తెలిపారు. స్థానిక జీవకారుణ్య సంఘం ఆవరణలో సంఘ సభ్యులు, దీని అనుబంధ సిద్ధి వినాయక సంఘ సభ్యులు కలసి రోలుగుంట, కొవ్వూరు గ్రామాల్లో ఇండియన్ నేవీ, ఆర్మీ మాజీ సైనికులకు మంగళవారం సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మాజీ సైనికులు మద్దు తమ్మునాయుడు, కొరుప్రోలు శ్రీరామ్మూర్తి, అల్లు శ్రీనివాసరావు, బైలపూడి వెంకటరమణ, బండారు గణేష్ తదితరులకు జీవకారుణ్య సంఘ సభ్యుల వారసులైన సుర్ల నాయుడుబాబు, మద్దు శ్రీను, కొట్టే సంజీవి, ఆడారి గణేష్ శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. సంఘాభివృద్ధి ప్రధాన సలహాదారుడు మద్దు గైరమ్మ సత్యం, నిర్వాహకులు మాకిరెడ్డి శ్రీను, తమరాన సత్యానారాయణ, సంఘ సభ్యుల వారసులు బండారు అచ్యుతానందం పాల్గొన్నారు.

నా భూమి - నా దేశం

కె.కోటపాడు: నా భూమి– నా దేశంలో భాగంగా కె.కోటపాడులో శిలాఫలకాన్ని ఎంపీపీ, జెడ్పీటీసీ అనురాధ ఆవిష్కరించి మొక్కలను నాటారు.

రాంబాబు మాస్టారుకు సేవా పురస్కారం



ఆర్డీవో జయరాం నుంచి పురస్కారం అందుకుంటున్న రాంబాబు మాస్టారు

రోలుగుంట: వృక్ష మిత్ర వ్యవస్థాపకుడు అప్పన రాంబాబు మాస్టారు సేవా పురస్కారం అందుకున్నారు. నర్సీపట్నం, చోడవరం నియోజకవర్గాల్లో పర్యావరణ పరిరక్షణలో భాగంగా పలు జాతులకు చెందిన లక్ష మొక్కలు నాటించి, వాటి సంరక్షణ కోసం సొంత నిధులతో వలంటీర్లను నియమించారు. తాజాగా మరో 50 వేలు మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సేవలు గుర్తించిన నర్సీపట్నం ఆర్డీవో హెచ్.జయరాం మంగళవారం సేవా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాంబాబు మాస్టారు మాట్లాడుతూ తనకు ఉన్నతాధికారులతోపాటు అన్ని వర్గాల సహకారంతో వృక్ష సంపద సంరక్షణకు కృషి చేస్తున్నానన్నారు.

21న ఉచిత కంటి శస్త్ర చికిత్సలు

అనకాపల్లిటౌన్: స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ రహదారిలోని రాజా ఆప్టికల్ కంటి ఆస్పత్రి ఆధ్వర్యంలో ఈ నెల 21న ఉచిత కంటి ఆపరేషన్లు నిర్వహించనున్నట్లు విశాఖ శంకర్ ఫౌండేషన్ ప్రతినిధి పూసర్ల రాజా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆపరేషన్ అనంతరం ఉచితంగా మందులు, కళ్లద్దాలు అందించనున్నట్లు తెలిపారు. 90322 23330 సంప్రదించాలన్నారు.